# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

## ఎ లైసెన్స్ టు కిల్

వారణాసి రామకృష్ణ

మహేశ్వరీ లారీ ట్రాన్స్‌పోర్టు ఆఫీసు చాలా సందడిగా ఉంది.

''సాబ్! మీకు ఫోన్ కాల్!'' అసిస్టెంటు ఓనరు వీర్రాజుతో చెప్పాడు. బిజీగా వున్న వీర్రాజు ఫోన్ అందుకోకుండా ''ఎవరు?'' ప్రశ్నించాడు.

''మార్టిన్! బెంగుళూరు నుంచి సాబ్!''

వినగానే వీర్రాజు 'కొంపదీసి సరుకు అన్‌లోడ్ అవలేదేమో' గొణుక్కుంటూ ఫోన్ తీస్కుని ''ఆ.. ఏందిరా మార్టిన్! ఏంది సంగతి?'' ఆందోళనగా అడిగాడు.

''అంతా మంచిగానే ఉంది సాబ్! సరుకు అన్‌లోడ్ పని అయిపోయింది.''

''వెరీగుడ్!'' రిలీఫ్‌గా ఫీలయి ''తిరిగి ఎప్పుడు బైలుదేరుతున్నావ్?'' అడిగాడు.

''సాబ్! అర్జెంటుపని వుంది. రెండ్రోజులు అత్తగారింటికెళ్ళొస్తాను సాబ్! బండిని వోబులేసు రేపు పొద్దున్నకల్లా తీసుకొస్తాడు, సాబ్!''

''సరే! కానీ ఆదివారం పొద్దున్నకల్లా ఇక్కడ ఉండాలి నువ్వు! నాగ్‌పూర్ లోడ్ ఒకటుంది.'' గట్టిగా చెప్పి ఫోన్ పెట్టేశాడు.

ఆదివారం రాత్రి బియ్యంలోడ్‌తో లారీలు సిద్ధంగా ఉన్నాయి. మార్టిన్ మాత్రం ఇంకా రాలేదు. అతనేకాక ఇంకా మరో లారీ డ్రైవరూ డ్యూటీకి రాలేదు.

వీర్రాజు అసహనంతో అందర్నీ బూతులు తిడుతున్నాడు.

''ఒకలోడు నాగపూరెళ్ళాలి! మరో లోడు మద్రాసెళ్ళాలి. చెప్పిన టైముకి డ్రైవర్లు రారు! డ్యూటీ ఏంజేస్తర్ర మీరు?'' అందర్నీ కేకలువేస్తుండగా మార్టిన్ ఒక కొత్తకుర్రాడ్ని వెంటబెట్టుకుని అప్పుడు వచ్చాడు.

చూడగానే వీర్రాజు ''ఏందీ.. ఇంత లేటా?'' అరిచాడు.

మార్టిన్ మాట్లాడకుండా తల దించుకున్నాడు.

''సరిసర్లే! ఎల్లెల్లు! లారీ చెక్‌చేసుకో!'' వీర్రాజు తొందరపెట్టాడు.

మార్టిన్ అక్కడ్నించి కదల్లేదు. ''ఏరా.. కదులూ! అన్నం తిన్నావా?''

సమాధానం చెప్పకుండా మార్టిన్ ''సాబ్.. మీతో చిన్నపని..'' నసిగాడు.

''ఏందిరా కత! ఇంతకీ వీడెవడూ?'' అంటూ కొత్తకుర్రాడికేసి చూశాడు.



## ఇలా

''అప్పారావు చాలా ఆశబోతు. ఏ విషయంలోనైనా సరే 'ఇంక చాలు' అనే పదం అనేది నోటినుండి రాదెప్పుడూ!''

''కానీ నేను రప్పిస్తాను.''

''అదెలా?''

''వెరీసింపుల్. నా కవిత ఒకటి వినిపించి 'ఇంకోటి వినిపించనా?' అనడిగితే సరి!''

## బాధ

''నన్ను క్షమించండమ్మా!'' బాధగా అన్నాడు పాలవాడు.

''దేనికో?'' అడిగింది ఇల్లాలు.

''ఇవ్వాళ కుళాయి రాకపోవడంవల్ల పాలల్లో మంచినీళ్ళు కలపలేకపోయాను.''

## వార్నీ!

ప్రియుణ్ని వెంటబెట్టుకుని ఐ స్పెషలిస్టు వద్దకెళ్ళింది అనుమానవల్లి.

''ఏంటమ్మా ప్రాబ్లం?'' అడిగాడు ఐ స్పెషలిస్టు.

దానికి అనుమానవల్లి ఇలా చెప్పింది.

''ఈ వ్యక్తి కళ్ళకి నేను తప్ప ఇంకెవ్వరూ అందంగా కనిపించకుండేలా ట్రీట్‌మెంట్ చెయ్యాలి సార్!''

## నాకోసం కాదు

వంటల రచయిత్రి వెంకటలత ఇంటి ముందు నిలబడి అరిచాడు ఓ బిచ్చగాడు.

''అమ్మా ధర్మం.''

''రా బాబూ! మా కంచంలో వడ్డిస్తాను. కడుపునిండా తిని వెళ్ళువుగాని'' అంది వెంకటలత ఆనందంగా.

దానికా బిచ్చగాడు కోపంగా ఇలా అన్నాడు.

''వాల్లాల్లేవమ్మా! నేను తింటానికా? మా టామీ కోసం అడిగానుగానీ?''

**-సుజీవన** (వారాసిగూడ)

''నా బామర్ది నెల్సన్. సాబ్! పనీ పాటా లేకుండా ఊళ్ళో తిరుగుతుంటే తీసుకొచ్చాను. తమరు ఏదైనా పని ఇప్పిస్తే...''

వీర్రాజు కుర్రాడికేసి సాలోచనగా చూసి-

''ఊ.. డ్రైవింగ్ నేర్చుకున్నాడా?'' ప్రశ్నించాడు.

''కార్లు, జీపులు తోల్తాడు కానీ లారీలు ఇంకా మంచిగా నేర్వలేసాబ్.''

''డ్రైవింగ్ లైసెన్స్ ఉందా?''

''లేదు సాబ్! తమరే ఇప్పిస్తే...'' వీర్రాజుకి పనితొందర గుర్తొచ్చి-

''తర్వాత చూద్దాం నువ్వెళ్ళు ముందు!'' అనేసి మళ్ళీ ఏదో ఆలోచన వచ్చినవాడిలా వెనక్కి పిల్చి ''నీ బామర్దిని ఇక్కడే ఉంచి పని చెప్పు! నువ్వు నాగపూరు నుంచి తిరిగొచ్చాక డ్రైవింగులో పర్‌ఫెక్టు చెయ్యి. ఈలోగా లైసెన్సు పని చూస్తాను'' చెప్పాడు.

''సరే సాబ్!'' మార్టిన్ వెళ్ళిపోయాడు.

రాత్రి పదిన్నర దాటింది. అన్ని లారీల డ్రైవర్లూ వచ్చారు. కానీ ఒకతను మాత్రం రాలేదు. కడుపు నొప్పితో ఆస్పత్రిలో చేరాడని తెలిసింది.

''తూ- వీడెమ్మ! ఎప్పుడూ రోగమే వీడికి!'' అంటూ వీర్రాజు తెగ గింజుకున్నాడు.

అనుకున్న ప్రకారం లారీలు గమ్యం చేరకపోతే ట్రాన్స్‌పోర్టు కంపెనీకి చెడ్డపేరు వస్తుంది. ఒక్కసారి ఫలానా కంపెనీ లారీవల్ల ఇబ్బందయిందని చెడ్డపేరు వస్తే- ఆ తర్వాత లారీలకి బుకింగులు దొరకటం కష్టం.


ఏంచెయ్యాలా అని ఆలోచిస్తున్న వీర్రాజుకి ఓ బ్రహ్మాండమయిన ఆలోచన తట్టింది. అసిస్టెంటుని పిల్చి ''ఆ కొత్త కుర్రాడు నెల్సన్ ఉన్నాడా?'' అడిగాడు.

''ఉన్నాడు సాబ్!''

''ఏం చేస్తున్నాడు?''

''లారీలు కడుగుతున్నాడు సాబ్!''

''వెంటనే ఇక్కడికి రమ్మని చెప్పు'' అనేసి ఫోన్ రింగ్ చేశాడు.




అవతల వ్యక్తి ఫోన్ తియ్యగానే, వీర్రాజు ఆత్రుతగా-

''అరె తమ్మీ! రామ్మోహన్ నువ్వేనా?'' అడిగాడు. క్షణం లోపే మళ్ళీ ''నీతో అర్జెంటు పనుందిరా తమ్మీ! వెంటనే ఇక్కడికొచ్చెయ్యి.''

వీర్రాజు హడావిడిగా చెప్పి మొహం మీద చెమటను తుడుచుకున్నాడు.

• • •

అది నగర శివార్లలో ఉన్న పెద్ద దాబా హోటల్!

వీర్రాజు, రామ్మోహన్ ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు.

తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసినందుకు కృతజ్ఞతగా రామ్మోహన్ ఆరాత్రి వీర్రాజుకి పార్టీ ఇస్తున్నాడు.

రామ్మోహన్ ఒకప్పుడు తిండికి కూడా గతిలేనివాడు. ఇంటర్ ఫెయిలయ్యాక చిన్నా చితక అనేక పనులు చేశాడు. డబ్బుమీద మోజు పెరిగి చివరకి దొంగ పనులు చెయ్యటంలో మంచి ప్రావీణ్యం సంపాయించాడు. ప్రతిదానికీ నకిలీలు తయారుచెయ్యటంలో పేరుపొందాడు.

వీర్రాజు పరిచయం అయ్యాక నకిలీ డ్రైవింగ్ లైసెన్సులు సృష్టించటంలో మరిన్ని మెలకువలు నేర్చాడు. అచ్చం వొరిజినల్స్‌ని పోలినట్లే ఆర్.టి.ఎ. అధికారుల ఫోర్జరీ సంతకాలతో, రబ్బరు స్టాంపులతో హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులు చేసి చాలా సంపాదించాడు.

పెద్ద ఇల్లు, రెండు కార్లు, సెల్‌ఫోన్‌తో రామ్మోహన్ జీవితం మారిపోయింది. వీర్రాజుతోపాటు తిరగటంతో అన్ని వ్యసనాలు వొంటబట్టాయి.

సెల్‌ఫోన్ రింగయితే రామ్మోహన్ తీశాడు. అవతల లైన్‌లో మార్టిన్-

''రామ్మోహనేనా?'' అడిగాడు. చికెన్ బిర్యానీ తింటున్న రామ్మోహన్ ఆగిపోయి-

''అవును! ఏంగావాలి?'' అడిగాడు.

''వీర్రాజుగారి కోసం ఇంటికి ఫోన్ చేస్తే సాబ్ మీతో పార్టీలో ఉన్నారని చెప్పారు. సాబ్‌తో మాట్లాడాలె'' అన్నాడు.

రామ్మోహన్ ఫోన్ వీర్రాజుకిస్తూ ''నీ డ్రైవరు మార్టిన్'' చెప్పాడు.

మార్టిన్ అనగానే వీర్రాజు ఆందోళనగా ఫోన్ తీస్కొని-

''యేందిరా- యాడున్నావిప్పుడు?'' అడిగాడు.

''అరెసాబ్! లారీ యాక్సిల్ విరిగిపోయింది! సూళ్ళూరుపేటకాడ ఉన్నాను.

బండి బాగు చేయించాల- నాతాన అన్ని పైసలు లేవు!''

''అట్లనా- సూళ్ళూరుపేటలోనే మహాలక్ష్మి కంపెనీ ఉంది చూడు- అక్కడికి పోయి పైసలు తీస్కో- మనకి తెల్సిన కంపెనీలే- నేను చెప్పిన అని చెప్పు.''

''అట్లనే సాబ్! కానీ మీరు సేటుకి ఫోన్ చేసి

చెప్పాలే-''

''అరె- నాపని నేను జేస్తగదా- నువ్వెందుకు ఫికరవుతావు? నువ్వెల్లి పైసలు దెచ్చుకుని బండి బాగు చేయించుకో- లోడు దింపేసి ఎల్లుండి రాత్రికి వొచ్చెయ్యి.''

''మంచిది సాబ్!''

''జర జాగర్త! ఇనపడిందా?'' అంటూ వీర్రాజు ఫోన్ తిరిగి రామ్మోహన్‌కి ఇచ్చెయ్యగా అతను ''ఏందంట కత అన్నా?'' అడిగాడు.

వీర్రాజు జరిగింది చెప్పాడు.

''మొన్నామధ్య నెల్సన్ అనేటోనికి లైసెన్సు ఇచ్చిన గదన్నా- ఆనికి బావ కదా ఈడు?'' అడిగాడు. వీర్రాజు అవునన్నట్టు తల వూపాడు.

''ఆని డ్రైవింగు ఎట్లుందన్నా? పోరడికి సదువులేదు. పెద్దబండి తోలిన అనుభవంలేదు. ఏదో ఆ రాత్తిరి నువ్వు అర్జెంటన్నావని అప్పటికప్పుడు లైసెన్సు తయారుచేపించి పంపినా- యాక్సిడెంట్లు గట్లసెయ్యడు గదా-'' చికెన్ ముక్క తింటూ రామ్మోహన్ అడిగాడు.

''అరె తమ్మీ! అందర్లోకి ఆడే బెస్టురా- పోరగాడు యమాఫాస్టు! బియ్యంలోడు మద్రాసులో దింపి మళ్ళీ ఆడికెల్లి సిమెంటులోడుతో ఈ రాత్రికే తిరిగొస్తున్నాడు!'' నెల్సన్ పనితనాన్ని మెచ్చుకుంటూ వీర్రాజు చెప్పాడు.

''గట్లనా.. ఇగపోదామా?'' అంటూ రామ్మోహన్ బైటకొచ్చాడు బిల్లు చెల్లించి!

వీర్రాజు కారెక్కి కూర్చున్నాడు. రామ్మోహన్ కూడ కారు ఎక్కబోతూ అక్కడ గోడకి అంటించిన ఇంగ్లీషు సిన్మా పోస్టరును చూపించి-

''గా సిన్మా పేరేంది అన్నా?'' అడిగాడు.

వీర్రాజు చదివి చెప్పాడు. రామ్మోహన్ కారు స్టార్టుచేసి ముందుకు పోనిస్తూ-

''సిన్మా మంచిగుంటదా? సెకండ్ షో చూసి ఇంటికి పోదాము రారాదూ?'' అడిగాడు.

''మందు ఎక్కువగా తాగితిమిగదరా తమ్మీ- నిద్దరొస్తున్నది! పైగా ఆ సిన్మా నేను ఎప్పుడో చూసిందేరా..'' ఆవులిస్తూ వీర్రాజు చెప్పాడు.

''గట్లనా- జర కతజెప్తే దార్లో ఇనుకుంటు పోవచ్చుగదన్నా-'' రామ్మోహన్ అడగ్గానే వీర్రాజు గట్టిగా నవ్వి- ''కత పెద్దగా ఏం లేదురా తమ్మీ! వొకడు మరొకడ్ని చంపనీకి ప్లాన్ చేస్తాడు.

రివాల్వరు, లైసెన్సు సంపాయిస్తాడు. తీరా క్లయిమాక్సులో ఆడు చంపేది ఎవుడ్నో తెలుసా?''

క్షణం ఆగి చెప్పాడు- ''రివాల్వరు, లైసెన్స్ ఇప్పించినోడినే!'' రామ్మోహన్ ఆశ్చర్యంగా నోరు తెరిచి ''ఆ.. గట్లనా!'' అన్నాడు.

''అవును! హీరో చంపాల్సినవానితో స్నేహం నటిస్తాడు. రివాల్వర్‌కి చట్టప్రకారం లైసెన్సు ఉంది. ఒక దినం విలన్ తనపై కుట్రపన్ని చంపబోగా, తనని తాను రక్షించుకునే ప్రయత్నంలో ఆ రివాల్వరు ఉపయోగించి చంపేశానని హీరో కోర్టులో చెప్తాడు. కేసు కొట్టేస్తారు. చెప్తే మజా రాదు తమ్మీ! సిన్మా చూస్తనే మంచిగుంటది!''

''అరె! మంచిగుందన్న కథలో క్లైమాక్స్! పెండ్లాం పిల్లల్తో రేపు దినం సూడాల!'' అంటూ హుషారుగా కారు స్పీడు పెంచాడు.

ఎదురుగా ఓ లారీ చాలా వేగంగా వస్తోంది. రామ్మోహన్ కళ్ళకి హఠాత్తుగా రోడ్డుమీద పెద్ద గుంత కనిపించింది. కారుని కుడివైపుకి తిప్పాడు.

లారీ కూడా కుడివైపుకే టర్న్ అయి వేగంగా వస్తోంది.

దిక్కుతోచక రామ్మోహన్ కారుని ఎడమవైపుకి తిప్పాడు.

అయితే, లారీకూడా అదేవిధంగా తిరిగి వేగంగా వచ్చి కారుని ఢీకొంది! రామ్మోహన్ సీటుకి స్టీరింగ్‌కి నడుమ నలిగి నుజ్జు నుజ్జు అయ్యాడు.

వీర్రాజు ఎవరో విసిరేసినట్టుగా ఎగిరెళ్ళి దూరంగా పడ్డాడు.

అయినా లారీకి బ్రేకు పడనట్టుగా దూసుకుని వచ్చేస్తోంది. వీర్రాజు భయంతో కేకలు వేశాడు. ఒక్కక్షణంలోనే లారీ వచ్చి తొక్కేసింది!

అక్కడితో ఆగకుండా అలాగేవెళ్ళి గోడని గుద్దేసి పెద్దచప్పుడుతో ఆగిపోయింది.

లారీ నడుపుతున్న నెల్సన్ అప్పుడు చూశాడు- ఓనరు వీర్రాజుని!

రక్తం మడుగులో కొట్టుకుంటున్న వీర్రాజు నెల్సన్‌ని చూసి నిర్ఘాంతపోయాడు.

పారిపోదామన్న ఆలోచనతో నెల్సన్ లారీలోంచి దూకేస్తూ- అక్కడున్న సినిమా హోర్డింగ్‌ని ఆసరా కోసం పట్టుకున్నాడు. అతని బరువుకి హోర్డింగ్ ఆగలేక పెద్దగా చప్పుడు చేస్తూ కూలి వీర్రాజు మీద పడింది!


మరింత భయపడ్డ నెల్సన్ ''నాకేం తెలీదు, నాకేం తెలీదు!'' అంటూ పిచ్చిగా పరిగెత్తిపోయాడు.

తర్వాతపోలీసులొచ్చి హోర్డింగ్ తీసి నిలబెట్టారు.

ఆ హోర్డింగ్ మీదున్న సిన్మా పేరు- 'ఎ లైసెన్స్ టు కిల్!'

★

## నిద్రలేక చిన్నారుల ఇబ్బందులు



ఏడునుంచి 12 ఏళ్ళ బాలబాలికలు నిద్రలేమి కారణంగా శారీరకంగా, మానసికంగా నష్టపోతున్నారని అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ నిర్వహించిన అధ్యయనంలో స్పష్టమైంది. ప్రవర్తన, భావనల్లో మార్పు కారణంగా వారు నిద్రపోవడానికి ప్రయత్నించినా నిద్ర రావడంలేదని అసోసియేషన్ పేర్కొంది. రాత్రిళ్ళు మెలకువగా వుంటే పొద్దునే పాఠశాలకు పరుగెత్తవలసి రావడంతో ఏ విషయాన్నీ అర్థం చేసుకోలేకపోతున్నారని కూడా చెప్పారు.

## ఉద్యోగుల్లో అది సర్వసాధారణం

ఆఫీసుల్లో ఉద్యోగులు వత్తిడికి గురికావడం అనేది సహజమైన విషయమే. అధికారుల తీరు, తోటి ఉద్యోగులు తనను అధిగమిస్తారేమో, పై అధికారుల ప్రశంసలకు పాత్రులవుతారేమో, తను ఈ పోటీలో వెనుకబడి రావలసి వస్తుందేమోనన్న భయం తదితర కారణాలవల్ల స్ట్రెస్ సాధారణంగా చోటు చేసుకుంటోంది. అమెరికాకు చెందిన హార్వర్డ్ స్కూలువాళ్ల పరిశోధనల్లో అఫీషియల్ స్ట్రెస్ అనేది స్మోకింగ్ అంత సీరియస్ వ్యవహారమని స్పష్టమైంది. క్రిస్ షార్ప్ అనే వైద్య సలహాదారు అంటారు 'ఉద్యోగంలో వత్తిడిని నిరోధించలేంగానీ దానిని అదుపు చేయవచ్చు' అని. ఏ పరిస్థితుల్లో ఎలాంటి టిప్స్ అవలంబిస్తే వత్తిడి దరి చేరదో ఉద్యోగులకు తెలియజేయడంవల్ల ఈ ఉపద్రవం నుంచి బయటపడవచ్చు అని ఆయన చెబుతున్నారు. మేనేజ్‌మెంట్‌లో సీనియర్ స్థాయివాళ్ళు ఈ విషయంలో చొరవ తీసుకుని ఉద్యోగులను ఎడ్యుకేట్ చేయాలంటున్నారు. సహచరులకు తమ మనసులో బాధను చెప్పుకోవడం ఫలితాన్ని ఇస్తుందని షార్ప్ చెబుతున్నారు.

-పల్లవి

